
A.V.N.R.

ఈస్టిండియా ఫిలిం కంపెనీవారి

# సతీ అనసూయ

Satee Anasuya



# ధ్రువవిజయం

druva vijayam

# సతీ అనసూయ

## కథా సంగ్రహము

గంగావతరణము :—విష్ణుపాదోద్భవియగు గంగ భగీరథ ప్రయత్నముచే ... జాటుద్వారమున భూమికవతరించి, ఆర్యావర్తమున ప్రవహించుచుండె ... కులు గంగాస్నానమున తమ పాపపంకముల తొలగించుకొనుచుండిరి. కాలక్రమ... వారి పంచమహాపాతకములు పిశాచరూపమున భాగీరథి నావేశించి, ఆమెను ... ధింపజొచ్చెను. ఇట్లు పాపభూతములచే కలుషభూతియై ఆక్రోశించు గంగా... యొద్దకు నారదు డేతెంచి పాపనివారణార్థము పరమేశ్వరునిసన్నిధికి ఆమెను ... డ్కొనిపోయెను. పరమేశ్వరుడు గంగాదేవి దురవస్థను గుర్తించి, "దేవీ! ప... వల్లగాని నీబాధ నివారణకాదు. అన్వేషించి, అట్టి సతీమణిని సమాశ్రయింపుమా" అని ఆదేశించెను. వెంటనే నారదుడు, "సమక్షమందేయున్నది. కదా జగదీశ్వరి" అని గంగాపాపనివారణమునకు పార్వతిని ప్రేరేపించెను. పార్వతి ప్రయత్నించి చూచెను. కాని కృతార్థురాలు కాలేకపోయెను.

అనంతరము నారదుడు లక్ష్మీదేవి నాశ్రయించుటకై, గంగాదేవిని వైకుంఠము ... కు గొనిపోయెను. అప్పుడే, విష్ణుసేవానిమిత్తమై వచ్చినదగ్గుటచే, సరస్వతీదేవి గూడ అచ్చటనే తటస్థించెను. అత్తకోడం డ్రిరువురును, గంగ నూరడించి, ఆమెబాధ నివారింప బ్రయత్నించిరి. కాని వారికిని సాధ్యముకాకపోయెను. హతాశయై గంగాదేవి అల్లాడుచుండ, నారదుడామె నూరడించి, "తల్లీ" భరతవర్షమునకు పోదమురమ్ము. అత్రిమహర్షి భార్య అనసూయ సాధ్వీశిరోమణి. ఆమె నీబాధ తప్పక నివారింపగలదు" అని భాగీరథిని వెంటబెట్టుకొని అనసూయాశ్రమమునకు పోయెను. తాము సాధింపలేని కార్యము భరతవర్షమందు ఒక మానవాంగన యెట్లు సాధింపనేర్చునో చూతమని కౌతుకమున త్రిదేవులు రహస్యముగ అత్రిమున్యాశ్రమప్రాంతమున పొంచియుండి పర్యవసానమును నిరీక్షించుచుండిరి. అంతకుమున్నే తన ఆశ్రమమునకేతెంచిన గంగా నారదులను ఆదరించి, అనసూయ తన పాతివ్రత్యప్రభావముచే, గంగాదేవి నా... రించిన పాపపిశాచములనెల్ల భస్మీకరించెను. దూరమందుండి, పర్యవసానమును ప... కించుచున్న త్రిదేవులను నారదుడు గుర్తించి పరిహాసమున సమక్షమునకు దయచేయ ... డని వారిని ఆహ్వానించెను. తప్పనిసరియై త్రిదేవులు అనసూయకడకు వచ్చిరి. ... కట్టింటికి దయచేసిన జగన్మాతలకు తానేమి ఆతిథ్యమిత్తునా అని ఆలోచించుచున్న ...

... చేరి దుక్కళవగలను ఆమె దోసిటిలో పోసెను. ... లుకకొంగున ముడివైచి తెచ్చిన ... మున్నగు పచనసామగ్రిలేకయే అనసూయ తన పాతివ్రత్య ... పోయి అగ్ని మంగలము ... దోసిటియందే వాటి నుడికించి అతిథుల కారగింప బెట్టెను. ఈ ఉక్క ... మహిమచే దోసిటియందే వాటి నుడికించి పెట్టుడని నారదుడు మున్నొకప్పుడు త్రిదేవుల నడిగెను. కాని ... కవగలనె ఉడికించి పెట్టుడని ... సాధ్యముకాక పోయెను. అనసూయ సతి కావించిన ఈ అక్షయపాకముతో త్రిదేవులే కాక, వారి పరివారమును, మునిపల్లెలోనున్న వారందరును సంతృప్తిగా విందారగించిరి. పరమానందభరితుడై భారతసాధ్వీ విజయప్రబంధగీతికను పాడుచు నారదమహర్షి అ... నసూయాసతిని ఆశీర్వదించెను. తన పాపపిశాచముల పరిమార్చినందులకు కృతజ్ఞయై, భాగీరథి అత్రిముని ఆశ్రమప్రాంతమున నదీరూపమున ప్రవహించుచు ఆ మునిపల్లెకు నీటి కొదవ లేకుండ అనుగ్రహించెను.

దీనితో పరిభవక్రోధము అధికమై, త్రిదేవులు, అనసూయాపాతివ్రత్యము ఎట్లయిన భంగముచేసి తీరవలయునని నిశ్చయించుకొనిరి. పార్వతి, భృంగీశ్వర నందీశ్వరుల నిందులకై నియమించెను. వారు సన్యాసివేషములతో నత్రిమునీ ... శ్రమమునకు "భవతి భిక్షాం దేహి" అని అకాలమున అనసూయను పరీక్షింప వచ్చిరి. అప్పు డత్రిమహర్షి అనసూయాంకతలము తలగడగా నిద్రించుచుండెను. ఆకటిచే నటుమటించు అతిథుల వాకిట గూలవైచి, పతిశుశ్రూష చేయుచున్నదను నెపముతో, భృంగి ఒక కాలసర్పమును అనసూయమెడపై విసరివైచెను. భర్తకు నిద్రాభంగము కాకుండ అనసూయ ఆ కాలసర్పమును పూలమాలగా మార్చివేసెను. ఈ ప్రయత్నము గూడ విఫలమగుటచే త్రిదేవులు మఱింత పట్టుదలవహించిరి.

అనసూయ శిష్యురాండ్రలో "సుమతి" అను ఒక సతీమణి కలదు. ఆమె భర్త కౌశికుడు. అతడు వ్యభిచారదోషమున కుష్ఠురోగియై, సుమతి కష్టనష్టముల బెట్టుచుండెను. ఎన్నిటికైన ఓర్చుకొని, ఏవగించుకొనక, ఆ యిల్లాలు పతినే ప్రాణపదముగా, దైవముగా నమ్మి సేవించుచుండెను. రోగములపాలై శరీరదార్ఢ్య ముడిగిపోయినను కౌశికునకు మునుపటి తన ఉంపుడుకత్తెయగు కనకాంగిపై కాంక్ష యుడిగినది కాదు. ఆమె నెట్లయిన తనకు అనుసంధానము చేయుమని భార్యను ప్రతిక్షణము వేధించుచుండెను. ఇది దాంపత్యధర్మము కాదని యెంత నొక్కి చెప్పినను వినక, కనకాంగిని తనకు ఒప్పింపకున్న ఆత్మహత్య చేసుకొందునని కౌశికుడు మూర్ఖించెను. చేయునదిలేక సుమతి కనకాంగియింటికేగి తన సౌజన్యముచే నెట్లో పతి అభీష్టమునకు అంగీకరింపజేసెను. నియమప్రకారము సుమతి అర్ధరాత్రమున పతిని వెంటబెట్టుకొని కనకాంగియింటికి నడపించుకొని పోవుచుండెను. అంతకుమున్నే మధ్యాభియోగమున రాజుచే శిక్షితుడై, మాండవ్యుడను కొండొకముని, ఆ త్రోవనే కొఱ్ఱవేయబడియుండెను. కటికచీకటిలో దారి తడువుకొనుచు, భార్యచే నడిపింపబడుచున్న కౌశికుని కాలు ఆ కొఱ్ఱకంబమునకు దాకెను. ఆ తాకునకు ప్రాణమవిసిపోయి మాండవ్యుడు ప్రచండకోపమున మండిపడి తన్నీవిధమున బాధించిన పాపాత్ముడు సూర్యోదయమైనవెంటనే మరణించుగాక అని శపించెను. ప్రమాదమును మన్నించని శాపము...

# సతీ అనసూయ

## కథాసంగ్రహము

గంగావతరణము :—విష్ణుపాదోద్భవియగు గంగ భగీరథ ప్రయత్నమున ... జాజూటుద్వారమున భూమికవతరించి, ఆర్యావర్తమున ప్రవహించుచుండెను ... కులు గంగాస్నానమున తమ పాపపంకముల తొలగించుకొనుచుండిరి. కాలక్రమ... న వారి పంచమహాపాతకములు పిశాచరూపమున భాగీరథి నావేశించి, ఆమెన ... ధింపజొచ్చెను. ఇట్లు పాపభూతములచే కలుషభూతియై ఆక్రోశించు గంగా... మొద్దకు నారదు డేతెంచి పాపనివారణార్థము పరమేశ్వరునిసన్నిధికి ఆమెన ... డ్కొనిపోయెను. పరమేశ్వరుడు గంగాదేవి దురవస్థను గుర్తించి, "దేవీ! పతి... వల్లగాని నీబాధ నివారణకాదు. అన్వేషించి, అట్టి సతీమణిని సమాశ్రయింపుమా" అని ఆదేశించెను. వెంటనే నారదుడు, "సమక్షమందే యున్నది. కదా జగదీశ్వరి" అని గంగాపాపనివారణమునకు పార్వతిని ప్రేరేపించెను. పార్వతి ప్రయత్నించి చూచెను. కాని కృతార్థురాలు కాలేకపోయెను.

అనంతరము నారదుడు లక్ష్మీదేవి నాశ్రయించుటకై, గంగాదేవిని వైకుంఠమునకు గొనిపోయెను. అప్పుడే, విష్ణుసేవానిమిత్తమై వచ్చినదగుటచే, సరస్వతీదేవి గూడ అచ్చటనే తటస్థించెను. అత్తకోడం డ్రిరువురును, గంగ నూరడించి, ఆమెబాధ నివారింప ప్రయత్నించిరి. కాని వారికిని సాధ్యముకాకపోయెను. హతాశయై గంగా... అల్లాడుచుండ, నారదుడామె నూరడించి, "తల్లీ" భరతవర్షమునకు పోదమురమ్ము; అత్రిమహర్షి భార్య అనసూయ సాధ్వీశిరోమణి. ఆమె నీబాధ తప్పక నివారింపగలదు" అని భాగీరథిని వెంటబెట్టుకొని అనసూయాశ్రమమునకు పోయెను. తాము సాధింపలేని కార్యము భరతవర్షమందు ఒక మానవాంగన యెట్లు సాధింపనేర్చునో చూతమను కౌతుకమున త్రిదేవులు రహస్యముగ అత్రిముస్యాశ్రమప్రాంతమున పొంచియుండి పర్యవసానమును నిరీక్షించుచుండిరి. అంతకుమున్నే తన ఆశ్రమమునకేతెంచిన గంగా నారదులను ఆదరించి, అనసూయ తన పాతివ్రత్యప్రభావముచే, గంగాదేవి ... రించిన పాపపిచాచములనెల్ల భస్మీకరించెను. దూరమందుండి, పర్యవసానమును ప... కించుచున్న త్రిదేవులను నారదుడు గుర్తించి పరిహాసమున సమక్షమునకు దయచేయుడని వారిని ఆహ్వానించెను. తప్పనిసరియై త్రిదేవులు అనసూయకడకు వచ్చిరి. ... కట్టింటికి దయచేసిన జగన్మాతలకు తానేమి ఆతిథ్యమిత్తునా అని ఆలోచించుచున్న అనసూయతో నారదుడు "ఇదిగో వీటిని సుగిశ్రగా ఉడికించిపెట్టుము" అని

...పాలుకకొంగున ముడివైచి తెచ్చిన చేర డుక్కుకనగలను ఆమెదోసిటిలో పోసెను. ... పోయి అగ్నిమంగలము మున్నగు పచనసామగ్రిలేకయే అనసూయ తన పాతివ్రత్య మహిమచే దోసిటియందే వాటి నుడికించి అతిథుల కారగింప బెట్టెను. ఈ ఉక్కు కనగలనె ఉడికించి పెట్టుడని నారదుడు మున్నొకప్పుడు త్రిదేవుల నడిగెను. కాని సాధ్యముకాక పోయెను. అనసూయ సతి కావించిన ఈ అక్షయపాకముతో త్రిదేవులే కాక, వారి పరివారమును, మునిపల్లెలోనున్న వారందరును సంతృప్తిగా విందారగించిరి. పరమానందభరితుడై భారతసాధ్వీ విజయప్రబంధగీతికను పాడుచు నారదమహర్షి అ... నూయాసతిని ఆశీర్వదించెను. తన పాపపిశాచముల పరిమార్చినందులకు కృతజ్ఞయై, భాగీరథి అత్రిముస్యాశ్రమప్రాంతమున నదీరూపమున ప్రవహించుచు ఆ మునిపల్లెకు నీటి... లేకుండ అనుగ్రహించెను.

దీనితో పరిభవక్రోధము అధికమై, త్రిదేవులు, అనసూయాపాతివ్రత్యమ ...ట్లయిన భంగముచేసి తీరవలయునని నిశ్చయించుకొనిరి. పార్వతి, భృంగీశ నందీశ్వరుల నిందులకై నియమించెను. వారు సన్యాసివేషములతో నత్రిమున్యాశ్రమమునకు "భవతి భిక్షాం దేహి" అని అకాలమున అనసూయను పరీక్షింప వచ్చిరి. అప్పు డత్రిమహర్షి అనసూయాంకతలము తలగడగా నిద్రించుచుండెను. ఆకటిచే నటమటించు అతిథుల వాకిట గూలవైచి, పతిశుశ్రూష చేయుచున్నదను నెపముతో, భృంగి ఒక కాలసర్పమును అనసూయ మెడపై విసరివైచెను. భర్తకు నిద్రాభంగము కాకుండ అనసూయ ఆ కాలసర్పమును పూలమాలగా మార్చివేసెను. ఈ ప్రయత్నము గూడ విఫలమగుటచే త్రిదేవులు మరింత పట్టుదలవహించిరి.

అనసూయ శిష్యురాండ్రలో "సుమతి" అను ఒక సతీమణి కలదు. ఆమె భర్త కౌశికుడు. అతడు వ్యభిచారదోషమున కుష్ఠురోగియై, సుమతి కష్టనష్టముల బెట్టుచుండెను. ఎన్నిటికైన ఓర్చుకొని, ఏవగించుకొనక, ఆ యిల్లాలు పతినే ప్రాణపదముగా, దైవముగా నమ్మి సేవించుచుండెను. రోగములపాలై శరీరదార్ఢ్య ముడిగిపోయినను కౌశికునకు మునుపటి తన ఉంపుడుకత్తెయగు కనకాంగిపై కాంక్ష యుడిగినది కాదు. ఆమె నెట్లయిన తనకు అనుసంధానము చేయుమని భార్యను ప్రతిక్షణము వేధించుచుండెను. ఇది దాంపత్యధర్మము కాదని యెంత నొక్కిచెప్పినను వినక, కనకాంగిని తనకు ఒప్పింపకున్న ఆత్మహత్య చేసుకొందునని కౌశికుడు మూర్ఖించెను. చేయునదిలేక సుమతి కనకాంగియింటికేగి తన సౌజన్యముచే నెట్లో పతి అభీష్టమునకు అంగీకరింపజేసెను. నియమప్రకారము సుమతి అర్ధరాత్రమున పతిని వెంటబెట్టుకొని కనకాంగియింటికి నడపించుకొని పోవుచుండెను. అంతకుమున్నే మధ్యాభియోగమున రాజుచే శిక్షితుడై, మాండవ్యుడను కొండొకముని, ఆ త్రోవనే కొఱతవేయబడి యుండెను. కటికచీకటిలో దారి తడువుకొనుచు, భార్యచే నడిపింపబడుచున్న కౌశికుని కాలు ఆ కొఱతకంబమునకు దాకెను. ఆ తాకునకు ప్రాణమవిసిపోయి మాండవ్యుడు ప్రచండకోపమున మండిపడి తన్నీవిధమున బాధించిన పాపాత్ముడు సూర్యోదయమైనవెంటనే మరణించుగాక అని శపించెను. ప్రమాదమును మన్నించని శాపమును

ఉపసంహరించి, పతిభిక్ష పెట్టుమని సుమతి మాండవ్యునెంతో వేడుకొనెను. కాని అతడు శాపోపసంహారమునకు సమర్థుడు కాకపోవుటచే సూర్యోదయమైనగదా, భర్త మరణించునది, కావున "సూర్యోదయమే కాకుండుగాక" అని ప్రతిశాప మొసంగి సుమతి తన పాతివ్రత్యప్రభావమున సూర్యోదయమునే నిరోధించెను.

సూర్యాలోకములేక నిరంతరాంధకారమున లోకవ్యవహారములు స్తంభించి పోయెను. దేవేంద్రాదులు సహితము దిక్కు తెలియక కల్లాడుచుండిరి. అంతట నారదోప దేశమున ఇంద్రాదులు అనసూయకడ కేతెంచి, సుమతితో చెప్పి సూర్యనిరోధమును తొలగింపుమని ఆమెను ప్రార్థించిరి. లోకక్షేమమునకై అనసూయ సుమతియొద్దకు దేవేంద్రాదులతో పోయి, బిడ్డా, ఏ ప్రభావమున నీవు ఇంతపని జేసితివో ఆ ప్రభావముననే నేను నీ పతిని బ్రతికించెదను. నిర్భయమున సూర్యనిరోధము తొలగింపుమని ఆదేశించెను. సుమతి పతి ఆనతితో శాపము పరిసంహరించి లోకములకు సూర్యాలోకమును కలిగించెను. అనసూయ కౌశికున కాయురారోగ్యభాగ్యముల ప్రసాదించెను. అనసూయవిజయపరంపరచే, త్రిదేవుల పరాభవక్రోధానలము విచ్ఛిన్నముగా ప్రజ్వలింప జొచ్చెను. ఆమె పాతివ్రత్య మేలాగైన భంగ మొనరించితీరవలయునని కడకు, వారు తమ భర్తల నిర్బంధ పఱచిరి.

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు మువ్వురు బ్రాహ్మణరూపమున అనసూయాశ్రమమునకు అతిథులై వచ్చిరి. ఆ మహాసాధ్వి భక్తిశ్రద్ధలతో అర్చించి వారికి ఇష్టాహారములు వడ్డించెను. కాని ఆ వంచకులు పరిషేచనసమయమున "అనసూయాసతీ! నీవు వివస్త్రవై ఆపోశన మిచ్చినగాని భుజింపము. ఇది మా వ్రతనియమము. అంగీకరింపవేని నీ సిద్ధాన్నమును విసర్జించి పోవుదుము" అని ఆమెను బెదిరించిరి. అమానుషమగు ఈ సంవిధానమునకు అనసూయహృదయము కంపించెను. కొంతవడికి మనసు నిబ్బరించుకొని ఆ మహాసాధ్వి పతిధ్యానపరాయణయై మంత్రజలము చల్లి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల పసిపాపలగమార్చి, వివస్త్రయై మాతృభావమున వారికి క్షీరాన్నమును గుడువబెట్టెను. ఇంతలో అత్రిమహర్షి తపోయాత్రనుండి మరలి తన పర్ణకుటీరమున కేతెంచి జరిగిన కథావృత్తాంత మెఱింగి బ్రహ్మానందభరితుడయ్యెను. అనసూయ ఆ పసిపాపల నెత్తి మాతృప్రేమతరంగడోలికల నూచుచు జోకొట్టుచుండెను.

విజయవార్తకై వేచియున్న త్రిదేవులకు నారదుడు బ్రహ్మ విష్ణుమహేశ్వరుల భంగపాటు వినిపించెను. గత్యంతరములేక త్రిదేవులు అనసూయాశ్రమమునకు వచ్చి, పతిభిక్ష పెట్టుమని ఆమెను ప్రార్థించిరి. అనసూయ తన పాతివ్రత్యప్రభావమున త్రిమూర్తులకు పూర్వరూపముల ప్రసాదించి, త్రిదేవుల మన్నించెను. అనసూయ పవిత్ర చారిత్రమునకు మెచ్చి, త్రిమూర్తులు తమ మూర్తిత్రయాంశల నేకాకారముతో "దత్తాత్రేయు"డను పేర ఆ పుణ్యదంపతులను పుత్రప్రభావమున సేవించిరి.

దత్తాత్రేయ – సాక్షాత్కారము.

---

# పాటలు

## ప్రార్థన

(భూప్; త్రితాల్)

జై మహాదేవ్, దేవరా!
త్రిశూల ధరణ, త్రిపురాంతక, గణేశ,
గిరిజావర, శంకరా! మహాదేవ్!
సకలలోక జీవతతికి నీవే
శరణ మపారకృపాకర, సదమల
బాలచంద్రశేఖర పరమేశ,
నమో, నమో, మహాదేవ్!
దేవరా, జై మహాదేవ్!

## గంగ

సోహిని : త్రితాల్

ఏదిదారి నా కిచటా
ఈ కలుషభూతముల పాలైతిని?
పుడమిజనుల పాపములను
తొలగింపు మటంచు నన్ను
ఇడుమలబడజేసె విభుడు,
ఎవరికి మొరలిడుదు, ఏదిదారి...?

## నారదుడు

(లలిత్ : దాద్రా)

ఆహా ఇదియేమి
గంగాదేవి కీ ప్రయాస!
భువనైకా రాధ్యరాయైన
పుణ్యశీల కేలా
ఈ పాపపిశాచ మహా
తాపము పరమేశా!

## నారదుడు

(కన్నడ)

భూతపతి సచరాచరభువన విలయ
కర్త నీభర్త శేడె నీయార్తి దీర్చ;
శివు డెరుంగడె నీ సాధుజీవనము,

## పార్వతి

(మోహన)

ఆదిశక్తి పరాశక్తి నగుదు నేని,
సతులలో నేన ఉత్తమ సతిని యేని,
స్వాంతమున గంగ నేను ప్రేమింతు నేని
కుటిలపాప పిశాచముల్ కూలుగాక

## సరస్వతి

(భైరవి)

ధాతకు వేదసంచయ వి
ధాతకు భూతమయ ప్రపంచని
ర్మాతకు భార్యనై సహచ
రించుచు, తచ్చరణాశ్రయంబునన్
పూతవచో మయాత్మనయి
పొల్చు వహించెద నేని, జాహ్నవీ
పాతకపుం బిశాచములు
భస్మము లయ్యెడుగాక ఏకమై!

## లక్ష్మి

(కేదార గౌళ)

నా మనోనాధుడే జగన్నాథుడేని,
తత్పద సమాశ్రయమున నే ధన్య నేని,
అఖిల శుభకారణము నా కటాక్షమేని,
భస్మమగుగాక జాహ్నవీ పాతకములు!

## నారదుడు

(మోహన)

గతజీవుడగు పతిన్ బ్రతికించె యము గెల్చి
సావిత్రి భారతసాధ్విగాదె,
తన సత్యమహిమచే దావాగ్ని చల్లార్చె
ధృతి చంద్రమతి భారతీయగాదె,
కులసతీత్వము అగ్నిగుండాన ప్రకటించె
సీత భారతధరాజాతగాదె
కినిసి దుర్మదకిరాతుని బూదిగావించె
దమయంతి భారతరమణిగాదె,

భారతధాత్రి పతివ్రతాత్వ ప్రభావ
భావసంపన్నతనుగాదె పంటభూమి,
అఖిలదేశాల కది ఉపాధ్యాయిగాదె

అనసూయ : ఆశ్రమ బాలికలు

[ఖమ్మాచ్ మాండ్ : పంజాబీ]

నాతికి పతిపద సేవా, స్త్రీ జాతికి,
సేవా పతిసేవా, ముక్తికిత్రోవ ?
శీలవతిరయె జాతి
జీవముగాదె ?
దేశోన్నతి సతిగాదె ? ... నాతికి ... !
వీరమాతృ పదవిభవోజ్వలయై
విశ్వము నేలెడుగాదే, సతి
సహధర్మిణియా సాధ్వీమణియే
జాతికి తేజముగాదే, స్త్రీ జాతికి ?
నాతికీ పతిపదసేవా, స్త్రీ జాతికీ,
సేవా పతిసేవా, ముక్తికి త్రోవ !

అనసూయ

[శ్రీరాగము]

తొలి జన్మంబునగాని, ఈ జననమందున్
గాని నా ఆత్మలో
తలపుల్, వాక్కులు, చేతలెల్ల
పతిపాదధ్యాన సంధాన ని
శ్చలతన్ ధన్యములేని, తత్సుకృత
లేశం బిప్డు డీజాహ్నవీ
కలుషాళిం బరిమార్చుగాక
త్రిజగత్కల్యాణ సంపాదియై !

అనసూయ

[శుద్ధ సావేరి]

నయనియమవ్రతుండయిన
నా పతి భవ్య తపంబె వహ్ని, అ
ద్వయమగు నా సతీత్వమె ఘృతంబు,
[illegible]

శ్చయముగ ఈ మదీయకర సంపుట
పాత్రికయందె ఈ అయో
మయచణక వ్రజంబు అతిథి మండలికిన్
భుజియింప యోగ్యమై ?

నారదుడు

[అఠానా : త్రితాల్]

భారతావనీ, పావనీ,
ధన్యవే మాతా, లోకాభినుత సాధ్వీ
సంతతీ, భారతావనీ, పావనీ !
భారతావనీ, జై భారతావనీ ;

ఆశ్రమవాసులు

[అఠానా : దాద్రా]

పతిదేవతా ప్రభావా విజయకేత
జయతు, జయతు, మహితా ?
భారతసాధ్వీ, జై భారతసాధ్వీ
జై సాధ్వీ, అభూతచరిత, నమస్తే
భారతసాధ్వీ !

నారదుడు

(అఠానా : త్రితాల్)

జై జై సాధ్వీ, జనమాననీయ
జై అనసూయా, జగదేకగేయా జై !
భారతావనీ, పావనీ !

అందరు

భారతావనీజై, భారతావనీ జై ! భారతావనీ

సుమతి

(కాలింగడా)

ఎచ్చటనో పరాంగన నిజేశుడు
గూడె నటన్న మాటకే
చచ్చిన చావగున్ సతికి, సాహసియై
పతియే పరాంగనన్
దెచ్చి యమర్పగా తనసతిన్
నియమించుట దానిగుండెలో
చిచ్చర బల్లెముల్ బొడిచి చీల్చుటెగా
[illegible]



అత్రి

(జిల్లాకాఫీ : త్రితాల్)

ఇహపరానందా ? జీవనమీవేగా ?
ప్రేమసుధా సారస రసీ
వీచికావిహారీ నైతీ,
కామినీమణీ నిను సతిగా
బడయగంటి నో సుశీలా ?

సుమతి

(జీవన్ పురి : పంజాబీ)

శాపము తగునా తాపసులకు, ఈ
పాపము వీడి కాపాడగదే !
తాపసేంద్ర నా యపరాధముకై
నాపతి నీగతి శాపహతునిగా
చేయనౌనె, నే నపరాధిని,
దయాళో అది నాపై మరలింపుము !

ఋషులు

(మాల్ కౌస్ : ఝుప్ తాల్)

ప్రథమ సంధ్యానియతి భగ్నమైపోయెగా,
విధివిహిత యాగముల్ వికలమైపోయెగా,
లోకబాంధవు డిపుడు రాకపోవుటను మా॥ !

కాపులు

(మాల్ కౌస్ : దాద్రా)

దేవా, ఎటుల బ్రతుకగలము మేమికన్,
కారుసీకటులు విడువలే దింకను
ఎన్న డెరుగము ఈ సిత్రము,
పంటభూములన్ని పాడయిపోతాయి
దేవరా, కావవా, బీదల మెటుల...!

పూజారులు

[మాల్ కౌస్ : త్రితాల్]

ఏమీ ఈమాయా !
దినకరు డుదయించకపోవుట నేడేమీ...మా
స్వామికి సేవావిధుల్ జరుగవాయె,

స్నానము చేయువారు

[మాల్ కౌస్ : ఏక్తా]

ఈశ్వరా ఇదేమిఘోర మీ సమయమున
పరమేశ్వరా
భాస్కరు డుదయించడాయె
భక్తినర్ఘ్యమిడుటకు జగదీశ్వరా !

దేవతలు

[మాల్ కౌస్ : దీప్ చంద్]

ఆహా జగమున నే కలుషమో !
జలజహితు డుదయింపడాయెను,
యజనయాగము లాగుటను మా
స్వజన భోగమూలూ ఆగెన్...

అనసూయ

[కాఫీ : త్రితాల్]

భయోత్పాత మేలా పావనా ?
నీపతిన్ బ్రతికింపనే లేనా, పావనా ?
జగము ప్రభాకరవిశూన్యమై
పొగుల, నొకనికై భువనావళి కీ
ఆపదలిడగా నగునె ఈవిధిన్ ?
నీ పతిన్ ఇకన్ బ్రతికింపనేలేనా, పావనా !

కౌశికుడు

[కాఫీజిల్లా : కేర్ వా]

పరమానందము నాకూ నేటికి
ప్రాప్తించెడుగా. నేటికి ?
ప్రాప్తించెనుగా !
పాపంబులు ఎన్ బాసి చనెనుగా,
సాధ్వీమణి అనసూయకృపచే !
కాయమా మహాకాంతిని చెందెన్;
పరమాత్ముని తపములు విడువక నే
భజియించెద మదినిన్ ఈవిధి !

అనసూయ

[కల్యాణి]

పతిసేవావిధి సంతతవ్రతముగా

ఉ

అతినిష్టానిధియైన నా పతి
    తపస్సిద్ధాత్ముడేనిన్, వివ
స్త్రీత నా కీయెడ మాతృభావ
    మొనగూర్పన్ మానసంరక్ష ఈ
అతిథుల్ ముప్పురు చంటిపాపల
    తెరంగై ఇంట పారాడుతన్!

అనసూయ

[మధ్యమావతి : జంపె]

జో అచ్యుతానంద,
జో జో ముకుందా!
...ర పరమానంద, లాలి, గోవిందా, లాలీ?
...లుల బ్రహ్మాండంబు
...ట్టి గావించి,
...లుగా వేదాలు
...ను లమరించి,
...బ్బైన ఫణిరాజు
...న్పు నమరించి,
...లియ డోలికలోను
...ర్చి లాలించీ,
    నోములే నోచినానో, లాలీ?
ఈ జన్మలో నాకు బిడ్డలైనారా, లాలీ?

నారదుడు

[అఠానా : త్రితాల్]

వగచి పనేమిక చనుడీ,
అనసూయా పాదాబ్జమే మీగతి!
భరతధాత్రి సాధ్వికా వంచనా?
పాప మహోఇక యేటికీయోచనా
ఆ మహా సాధ్వినే వేడకిట
వగచి పనేమిక చనుడీ?
అనసూయా పాదాబ్జమే మీగతి?

నారదుడు

[మధ్యమావతి : జంపె]

ముల్లోకముల నేలు
ముమ్మూర్తులారా,
అడ్డాలలో నేడు
బిడ్డలైనారా?
కర్మసూత్రము లెందు
గడువంగ తరమె
దేవతాళికి నైన,
దేవదేవులకు నైన లాలీ

ఆశ్రమవాసులు

[యమన్ కల్యాణి : దీప్‌చంద్]

జై జై బోధానంద,
సాధురూపా, భువనదీపా,
పాహి పాహి!
జయతి దత్తాత్రేయ మూర్తి!
అజహరి, హరాది
తేజోమూర్తి, జై జై!!

—...—

# ధ్రువవిజయం

## కథాసంగ్రహము

స్వాయంభువ మనుపుత్రుడైన "ఉత్తానపాదు"నకు, "సునీతి" "సురుచి" అని ఇద్దరు భార్యలు. సునీతి కొడుకు "ధ్రువుడు", సురుచి కుమారుడు "ఉత్తముడు" ఉత్తానపాదునకు చిన్న భార్య యగు "సురుచి"యందు పక్షపాతము. "సురుచి" స్వాభావికముగ గడసరి, మచ్చరాల మారి. ఆమెకు సునీతిపై పగ, ధ్రువునియం దసూయ. చిన్ననాటియందు ధ్రువునకు హరిభజనములే ఆటపాటలు. బాల్యక్రీడలందు ధ్రువునకు, ఉత్తముడే ఎడబాటెఱుంగని సైదోడు. కల్లకపటము ఎఱుంగని ఆ కుమారుల బాల్యస్నేహము ఆ మచ్చరాల సురుచికి అరుచికరము. ఒకనాడు ఆ కుమారులు తోడిబాలురగూడి హరిభజన చేయుచుండుటను చూచి, సురుచి కొఱకొఱ లాడుచు, భజనకూటమునుండి తన కొడుకును బలవంతముగ లాగుకొనిపో... సవతి కొడుకును చెంపవాయకొట్టి తరిమివైచెను. ధ్రువుడు పెద్దపెట్టున ఏడ్చుచు తండ్రి సన్నిధానమునకు పోయెను. అంతకుమున్నే సురుచి, తన కొడుకును పెనిమిటి తొడపై నెక్కించి అతడు వాని ముద్దులాడుచుండ, చెంతనుండి తాను తన వాల్లభ్యపై భవమును వెళ్ళబోయుచుండెను. ధ్రువుడు సురుచికి వెఱచి, దూరమందె నిలిచి బిక్కమొగమున వెక్కి వెక్కి యేడ్చుచుండెను. కొంతవడికి తండ్రి పుత్రవాత్సల్యమున "ధ్రువా ఎందు కేడ్చుచున్నావు? ఇటురా" అని చేరబిలిచెను, ధ్రువుడు మెల్లగ తండ్రికదకేగి, తమ్మునితోపాటు రెండవతొడపై కూర్చుండబోయెను. వెంటనే సురుచి "ఔరా పిలిచినంతనే తలకెక్కుడవుగా! లే?" అని సవతి కొడుకును అవలకు లాగివైచెను. "తల కెక్కితినా? తమ్మునితోపాటు నాతండి తొడపై కూర్చుంటిని" అని ధ్రువుడు పలికినంతమాత్రమున, సురచి "ఓరీ నీకాభాగ్యమేయుండిన సునీతి కడుపున యేలపుట్టెదవు? పో, నీవు భజనచేయుదవే, ఆ హరినిగూర్చి తలక్రిందుగా తపస్సుచేసి నాగర్భవాసమున జన్మింపుము; అప్పుడు నీతండ్రి తొడపైకాదు తలపైనెక్కి కూర్చుందువు" అని సవతి బిడ్డను మెడబెట్టి గెంటివైచెను. ఆ దారుణ వాక్యము చిచ్చ ఱకోలవలెగ్రుచ్చుకొని ఆ బాలకుని ఉల్లము దహించుకొనిపోయెను. పరాభవ ధూమ మాతని హృదయకాశమును గప్పివైచెను. కొంతవడికి ధ్రువుని మనోవీధియందొక విజ్ఞానజ్యోతి ఆవిర్భవించెను. వెంటనే ఆ బాలకుడు సురుచి పాదములపైవ్రాలి "తల్లీ, ధన్యోస్మి, నీవేనాకు గురుదేవతవు. నిత్యము, నిరవధికము అగు హరిపదప్రాప్తికి నాకు మార్గముచూపితివి, ఇంక సెలవిమ్మ" అని తదేక దీక్షతో తపోవనమునకు పయనమయ్యెను. తండ్రి సైతము ధ్రువుని తపస్సంకల్పము మరలింపలేకపోయెను. ఉత్తముడుగూడ అన్నతో బయలుదేరెను. కాని సురుచి వానిని బలవంతముగ నిరోధించెను. ఈ అవమాన వృత్తాంతమును దాసివలన విని, సునీతి తన దురదృష్ట...

దుఃఖించుచుండెను. ధ్రువుడు తల్లియొద్దకేతెంచి, తన మనోనిశ్చయమును నివేదించి, ఊరడించి, ఆశీర్వాదమందుకొని తపోయాత్రకుపోయెను.

తదేకనిష్ఠతో ఏకాకియై కీకారణ్యమున బడిపోవుచున్న ధ్రువకుమారునకు నారదమహర్షి ఎదురుపడి, వాని మనోనిశ్చయమును పరీక్షించి, వాసుదేవ మహామంత్రమును ఉపదేశించెను. యమునా నదీతీరమున సిద్ధాశ్రమము కల్పించుకుని, ధ్రువుడు నిరాహారుడై నిర్వికల్పక సమాధితో చిరకాలము శ్రీహరినిగూర్చి తపస్సుచేయుచుండెను. ఆ బాలకుని తపోనల జ్వాలలతో ముల్లోకము లల్లకల్లోలములయ్యెను. దేవేంద్రాది దిక్పాలకుల ఆస్థానములు సైతము దిద్దిరతిరిగిపోయెను. ధ్రువుని తపోనిష్ఠంగూర్చిన వృత్తాంతమును నారదుడు ఇంద్రాదులకు తెలియజేసెను.

"తన మహేంద్రపదవి కెక్కడ చిక్కుసంభవించునో" అని దేవేంద్రుడు ఆ బాల తపస్విపై పంతగించి వానిపై శిలావర్షము గురియించెను. హోరుమని ఝుంఝామారుత సప్తకము ఒక్కమాఱుగా వీచి విజృంభింపచేసెను. కాని ధ్రువుడు [illegible] సంచలింపక, తపోదీక్ష సాగించుచుండెను. అప్పుడు భక్తరక్షాపరాయణుడగు శ్రీమన్నారాయణమూర్తి లక్ష్మీసమేతుడై సాక్షాత్కరించి, దేవేంద్రాదుల మందలించి, ధృవకుమారు ననుగ్రహించి, వానికి అవ్యయము, అనన్యాధిష్ఠితము అగు ధ్రువపదమును ప్రసాదించెను.

పాంచభౌతిక శరీరమును విడిచి ముక్తసంగుడై, ధ్రువకుమారుడు జ్యోతిర్మయమగు నక్షత్రరూపమున ఆకాశమున కేగి హరిపదము నధిష్ఠించెను.

—•••—

# పాటలు

### ప్రార్థన
(హంసధ్వని : రూపకము)

జయ కమలనాభ సకల
భువన జీవనా దేవా!
జయ కరుణా పారీణా,
సరోజదళ నేత్రా జే!
తులసీదళ సంసేవిత,
ధారుణి లలనా రమణా!
ఆదిదేవ, అభయమీవ
హే భవ భయహారణా జే!

### ధ్రువుడు
(సారంగ్ : కేర్వా)

భజన

మధుసూదన శ్యామహరే
శౌరీ! మము గావవె
దేవదేవ, జగదీశ, పరాత్పర,
దీనదయా శరధీ, శౌరీ,
మము గావవె!

### సునీతి
(కాఫీ : త్రితాల్)

పాలన సేయగదే దయానిధే!
కాలహరణ మిది ఏలా, పరాకా?
పతితోద్ధారా, పలుక విదేరా,
భక్తపరాయణ శౌరీ మురారీ!

### ధ్రువుడు
[బిల్హారి]

తమ్మునికంటె నెంతమమతన్ నను
జూచితివమ్మ తల్లి, ని
త్యమ్మగునట్టి శ్రీహరి పదాంకము
కాంతును, దానికా అని
త్యమ్మగు తండ్రిగారి ప్రణయాంకము
గూర్చితి వీ ఋణమ్ము తీ
యమ్మరో, నీదు గర్భమునందు
జనించితి నేని తీరునే!

### ధ్రువుడు
[శ్రీరాగము]

నీదు ప్రేమాంకమున నిల్వ
ఈ యభాగ్యపు కొడుకు నీకేల
అఖిల లోకైక జనకుడా హ
నీకు జనకుండు, వానిసన్నిధికే

### ధ్రువుడు
[భైర్వి : కేర్వా]

భజన.

నారాయణ, గోవిందా హరి నీ
నామమె కీర్తింతున్, శ్రీహరి
శౌరీ, నీ చరణారవిందమే
శరణం బిక మాకు, నీవే దేవా!
తారకనామా దనుజవిరామా,
శ్రీరమాపతి, నీవే గతి, హరి, నారాయణ!

### సునీతి
[భాగేశ్వరి]

కడుపునన్ గన్న సుతుని నిన్ గాన విడిచి
పతిచరణ దాసిగానైన పనికిరాక
శిథిలతా కాంకురం బైన జీవయాత్ర
యెట్లు సాగించుకొందురా యిటు కుమార!

### ధ్రువుడు
[కాఫీ జిల్లా : ఖవ్వాలీ]

స్మరింతున్ శ్రీరమానాధా
సదా నీ దివ్యనామమునే!
భరింతున్ సేవ నీ పాద
రాజీవసేవా నా మనువున్!

...రింతున్ నీదు శరణమ్మనన్ !

నారదుడు

[మాండ్ జిల్లా : దాద్రా]

దేవ, సకలదనుజ హారీ,
దీన జనోద్ధారీ!
నిత్యానంద మురారీ,
నిజభక్తుల ...వ రావే!
అ... ...దవములాత్మ,
దిక్పాలకుల !
వృత్తా...

నారదుడు

"తన [ఆనంద భైరవి]

ఆ బాల తపస్థితి నిర్వికల్పకే
ఝుంఝూమ ధన్ దివ్యకల్పంబు లు
...సవరించు తత్త్వవిదు
... డా ప్రహ్లాదుడే గాన డ
...సాయుజ్యము, పాలసాపడవు,
బాల్యోద్రేకమున్ చాలు, ఏ
గతి జీవింతువు కానలో, తప మనంగా
నేమి, పిన్నా...టయా ?

ధ్రువుడు

(మాల్ కోస్)

భక్తవత్సలుడౌ పరాత్పరుడు హరియె
నన్ను బాలింపగా పంపినాడు నిన్ను
ఈవె గురుదేవుడవు, అనుగ్రహింపుమయ్యా
తారకంబైన దివ్యమంత్రంబు నాకు!

ధ్రువుడు

(మాండ్ : పంజాబీ)

ధన్యుడనైతిని మహానీంద్రా నే......
ఆ దనుజ హారినిన్ దర్శింతున్ నే...
పావన నాముని పరమాత్ముని
ఆ దనుజహారినిన్ దర్శింతున్ నే..

ధ్రువుడు

(భీమ్‌పలాస్ : పంజాబీ)

హే వాసుదేవా, నాపై
ఇకనైనా దయరాదా!
దీనజనా దీన
పాలిత లోకా, ఇదే పరాకా ?
పల్కవిదేలా భక్తవిలోలా ?
భారమా రమారమణా ? నా
దరి రావా హే వరదా దేవా ?

ఉత్తముడు

(భైరవి : ధుమాళి)

దయలేదా, అనుజా నాపై!
భయదాటవికే పాలైనావో,
నీతో జతగా నే రా తగనా,
పాతకినా వను బాయా!
దయలేదా, అనుజా నాపై!

ధ్రువుడు

(ఆరభి : ఆది)

తరంగము

శరణం భవ, కరుణానుయ
కురు దీనదయాళో!
కరుణారస, వరుణాలయ,
కరిరాజకృపాళో!
అఘనాశన విధినామయ
మధుసూదన, మధుసూధన,
హర మామకదురితం!

విష్ణువు

(దుర్గా : త్రితాల్)

ఆనందించితిగా కుమార నే,
ధీనిధానా, నీ ధీరతపమునకు!
త్రిగుణాతీతా, జగదధినేతా,
తేజోమయమగు దివ్యపదం బిదె!

—•••—